చిట్టిగువ్వ చిట్టిగువ్వ చెట్టుపిలిచిందే రా.. చక చక రా
చిట్టిగూడు కట్టి నీకు ఇస్తనేమో రా చక చక రా
కొమ్మతోటి రెమ్మతోటి జట్టు కట్టాలే రా చక చక రా
మట్టి నుంచి మబ్బుదాక రెక్క లెగరాలే రా చక చక రా
ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు రెక్క విచ్చుకుందే నీగుండెల్లో నాగుండె ఆశ
ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు ప్రాణం పోసుకుందే నీ కళ్ళల్లో నీరయ్యే ఆశ
ఎదురుగ అదిగో వెలుగుల పంట నినురమ్మన్నది తనవెంట
పరుగున పరుగున పరుగున వెళ్లి పంచిపెట్టు పంచిపెట్టు వూరు ఊరంతా రా చక చక రా
నిన్ను చూసి పొంగి పోయే ఊగుతారంటా రా చక చక రా

ఆట పాటల ఈడున బోలెడు బారాలు మొసావటే..
ఒక్కనిమిషం ఓర్చుకోవే తెలికవుతుందే అనురాగాల ఆశిషులుంటాయే
ఈత్యాగాల కథ మలుపునే నవ్వుల వెన్నెల వేకువల్లె నీలాకాశం తోడుంటే..
అంబరాల సంబరాలు మాకు తేవాలే... రా చక చక రా

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy